## ధరణి తీసేస్తే.. పైరవీకారుల రాజ్యం



మొగుళ్లపల్లి, నవంబర్ 28 : పాత రెవెన్యూ పద్ధతితో భూమి పట్టా కావాలంటే పైరవీకారుల వద్దకు చెప్పులరిగేలా తిరిగెటోళ్లం. వాళ్లకు పైసలు ఇచ్చి బాంచెన్ నా పని చేయించు అని రెండు చేతులతో దండాలు పెట్టెటోళ్ళం. సీఎం కేసీఆర్ ధరణి తీసుకచ్చినంక పైసా ఖర్చు లేకుండా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చినయ్. అంతా ఆన్‌లైన్ కావడంతో మన భూమి మనకు తెలువకుండా మారే అవకాశం లేదు. రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి రైతు రుణపడి ఉంటడు.కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేస్తామని అంటుంటే మళ్లా పాత రోజులు గుర్తుకత్తానయ్. ధరణి తీసేస్తే పైరవీకారులదే రాజ్యం అయితది.

**- లోనె శంకర్‌రావు, రైతు, మొగుళ్లపల్లి.**

## కాంగ్రెస్‌కు ఓటేస్తే నోట్లో మట్టి పోసుకున్నట్లే..



కాటారం, నవంబర్ 28 : బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌తో సంతోషంగ వ్యవసాయం చేసుకుంటున్నం. తెలంగాణ రాకముందు కరెంట్ సరిగా లేక భూములన్ని బీడుగా ఉండేది. ఇప్పుడు రైతులంతా రెండు పంటలు పండించుకుంటున్నరు. మళ్లీ కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్ అంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నరు. అవి పెట్టాలంటే రైతులకు అదనపు భారం అయితది. నిత్యం ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. ఆ పరిస్థితి వద్దేవద్దు. కాంగ్రెసోళ్లొస్తే మన నోట్లో మనం మట్టి పోసుకున్నట్లయితది. కేసీఆరే రావాలి. రైతులకు మేలు జరగాలి. కాంగ్రెసోళ్లను తరిమికొడతం.

**- పప్పుల వెంకటేశ్, రైతు, బొప్పారం కాటారం.**

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- **కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల పాలైతం..**
- **వరికోల్‌పల్లి భూసమస్యలు పరిష్కరిస్తా..**
- **మ్యానిఫెస్టోతో పేదలకు మరింత లబ్ధి**
- **మరో 5000 మందికి గృహలక్ష్మి**
- **కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి**
- **బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి**



చిట్యాల : ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల/టేకుమట్ల/మొగుళ్లపల్లి, నవంబర్ 28 : బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం చిట్యాల మండలంలోని వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి, టేకుమట్ల మండల కేంద్రంతో పాటు రామకృష్ణపూర్(టీ), మొగుళ్లపల్లి మండలం వేములపల్లిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. గ్రామంలోని కార్యకర్తలు, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి ఓటేసి గెలిపిస్తే ఐదేండ్లు సేవ చేస్తానన్నారు. వరికోల్‌పల్లి, కుమ్మరిపల్లి గ్రామాల్లో ప్రధానంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రతి ఒక్కరికి పట్టాలు ఇప్పిస్తానన్నారు. సీఎం కేసీఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూర్చేలా మ్యానిఫెస్టో రూపొందించారని, దాని వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు నమ్మొద్దని, కళ్ల ముందున్న అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే కష్టాల పాలవుతామన్నారు. వారి హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెల్వదని, సీఎం కేసీఆర్ 24 గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. అలాగే రైతు బీమా, రైతు బంధు లాంటి పథకాలకు ఇప్పుడిచ్చే కన్నా ఎక్కువ డబ్బులు ఇవ్వనున్నామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ దూసుకుపోతున్నదని, గతంలో ఏం చేశారు? ఇప్పుడు ఏం చేయబోతున్నారు? అని కాంగ్రెస్ నాయకులను ప్రజలు అడగాలన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలన్న రేవంత్‌రెడ్డిని, వారి అభ్యర్థులను తెలంగాణ నుంచి తరిమేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెండేళ్లలో దళితులందరికీ 100 శాతం దళితబంధు, మరో 5000 మందికి గృహలక్ష్మి ఇస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు రక్ష అన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా చివరికి నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. విజ్ఞులైన ప్రజలు కారు గుర్తు కు ఓటు వేసి తనను మరోసారి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని గండ్ర కోరారు. కార్యక్రమంలో చిట్యాల నుంచి ఏరుకొండ గణపతి, పెండెం సాంబమూర్తి, కట్టెకోళ్ల రమేశ్, శిరీషారవి, ఎల్లవేన ప్రభాకర్, మల్లక్క, జన్నె యుగంధర్, ప్రభాకర్, శ్రీశైలం, స్వామి, పంచిక అశోక్, గొర్రె అనిల్ యాదవ్, మందరాజు, గణేష్ , టేకుమట్ల నుంచి పులి తిరుపతిరెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, సట్ల రవి, గునిగంటి మహేందర్, పొలాల సరోత్తంరెడ్డి, ఆది రఘు, మంచాల మొగిళి, లింగారెడ్డి, నల్ల సునీతారెడ్డి, మొగుళ్లపల్లి నుంచి బెల్లంకొండ మాధవి, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, బల్గూరి తిరుపతి రావు, సంపెల్లి నర్సింగరావు, జోరుక సదయ్య, ఆరెల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు.. ప్రచార జోరు

- **ఇంటింటికీ వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు**
- **అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ..**
- **గండ్రను గెలిపించాలని వినతి**


కృష్ణకాలనీ, నవంబర్ 28 : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలుపు కోసం అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 11, 12, 13, 14 వార్డుల్లోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, కాశీంపల్లి, జంగేడులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతారాయమల్లు, బానోత్ రజితాజుమ్ములాల్, మంగళపెల్లి తిరుపతి, ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, 3, 4, 18, 19, 20, 21, 23, 24, 25, 30 వార్డుల్లోని సీఆర్‌నగర్, రాజీవ్‌నగర్‌కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీనగర్, రెడ్డికాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, కారల్‌మార్క్స్‌కాలనీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు పిల్లలమర్రి శారదానారాయణ, నాగుల శిరీషాదేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, మాడ కమలాలక్ష్మారెడ్డి, మేకల రజితామల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే 5, 6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికాశ్రీనివాస్, 15, 26, 28 వార్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో కౌన్సిలర్ పానుగంటి హారికాశ్రీనివాస్, ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఇర్ఫాన్, మచ్చ వెంకన్న, సింగనవేణి చిరంజీవి యాదవ్, రాజిరెడ్డి, గండి శ్రీనివాస్, మేనం రాజేందర్, కవ్వంపెల్లి శేఖర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి, చిత్రంజన్, లక్కాకుల దేవేందర్, రాకేశ్, దుండ్ర కుమార్, బోయిని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సుభాష్‌కాలనీలో..

భూపాలపల్లి రూరల్ : మున్సిపాలిటీలోని 16, 17, 29వ వార్డుల్లోని సుభాష్‌కాలనీ, రాంనగర్‌లో భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంతో అవగాహన కలిస్తూ కారుగుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, చుక్క బాలరాజుగౌడ్, అల్లూరి కుమార్, పందిల్ల రమేశ్, గోగుల శ్రీనివాస్ రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, భూక్యా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### రేగొండలో..

రేగొండ : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గెలుపు కోసం రేగొండ, గోరికొత్తపల్లి మండలంలో నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. గోరికొత్తపల్లి, రంగయ్యపల్లె, దమ్మన్నపేట, పొనగల్లు, మడ్తపల్లి, రూపిరెడ్డిపల్లె, నిజాంపల్లె, జగ్గయ్యపేట, బాగిర్థిపేట, జూబ్లీనగర్, నారాయణపురం, తిరుమలగిరి తదితర గ్రామాల్లో కారు గుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, మోడెం ఉమేశ్‌గౌడ్, నడిపెల్లి విజ్జన్‌రావు, ఇంగె మహేందర్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : ఓటు అభ్యర్థిస్తున్న వెంకటరాణి



భూపాలపల్లి రూరల్ : సుభాష్‌కాలనీలో ప్రచారం



రేగొండ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మద్దతు ప్రకటిస్తున్న యాదవ మహాసభ ప్రతినిధులు

## బీఆర్ఎస్‌కే యాదవుల మద్దతు

కృష్ణకాలనీ, నవంబర్ 28 : బీఆర్ఎస్ పాలనలోనే యాదవ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని అఖిల భారత యాదవ మహాసభ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో యాదవ కులస్తులు బీఆర్ఎస్‌కు మద్దతునిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తమ కుల సంఘ కమ్యూనిటీ హాలు కోసం 30 గుంటల భూమితో పాటు రూ. కోటి నిధులు కేటాయించారన్నారు. గండ్రతో పాటు మంథని అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో కడారి రమేశ్‌యాదవ్, ఆత్మకూరు స్వామి, యాదన్ల రామన్న, దాసరి రాజు, దొంగల ఐలయ్య, పోలవేని అశోక్ యాదవ్, ఐలయ్య, సంపత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

### లంబాడీలంతా బీఆర్ఎస్ వైపే..

సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తండాలు, గూడేలు అభివృద్ధి చెందాయని సేవాలాల్ సేన జాతీయ ఉపాధ్యక్షుడు, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నంగావత్ రాజేశ్ నాయక్, సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో లంబాడీ కులస్థులు తమ మద్దతు బీఆర్ఎస్‌కే అని ప్రకటించారు. కారు గుర్తుకు ఓటేసి భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో రాజు నాయక్, బానోత్ మధూకర్ నాయక్, భూక్యా రమేశ్, బోడ పద్మ, లావుడ్యా మధూకర్, రాంసింగ్, రాజేంద్ర ప్రసాద్, మహేశ్వర్ నాయక్, అజ్మీరా రాజుతదితరులు పాల్గొన్నారు.

### టీఎస్ ఎమ్మార్పీఎస్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎస్ ఎమ్మార్పీఎస్ మద్దతు బీఆర్ఎస్‌కే అని భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు శీలపాలక హరీశ్ మాదిగ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితబంధుతో ఎంతో మంది ఆర్థికంగా అభివృద్ధి చెందారని, గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో రేణుకుంట్ల మహేశ్ మాదిగ, ఓంకార్, పుల్ల సతీశ్, నెరుపటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

- **నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,73,633 మంది**
- **8 మండలాల్లో 317 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
- **93 సమస్యాత్మకం.. 17 మావోయిస్ట్ ప్రభావితం**
- **ఇప్పటి వరకు రూ.32 లక్షలు సీజ్ చేశాం.**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 28 : భూపాలపల్లి నియోజక వర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న జరగబోయే సాధారణ ఎన్నికల కోసం భూపాలపల్లి నియోజకవర్గంలోని 8 మండలాల్లో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 93 సమస్యాత్మక, 17 మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 2,73,633 మంది ఓటర్లున్నారని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి రూ.32 లక్షలు సీజ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.